# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 173 | పేజీలు : 08 | బుధవారం | 01-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2025 జూన్ 30వ తేదీ

## ఒక చీకటి రోజు

- తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు: హరీశ్ రావు 2
- సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్
- 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య

# వరిసాగు తగ్గించి మెట్టపంటలు వేసుకోండి

రైతుభరోసా నిధుల విడుదల సభలో సీఎం రేవంత్ రెడ్డి

- రైతు భరోసా కింద తొలివిడతలో 41.37 లక్షల మంది రైతులకు సాయం
- రూ.2,482 కోట్లు నిధుల విడుదల
- శిల్పకళా వేదికగా జరిగిన సభలో నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడతాయని, రైతులు వరి సాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి పంటల పెట్టుబడి కోసం మొదటి విడతలో 41.37 లక్షల మంది రైతులకు రూ.2,482 కోట్లు రైతు భరోసా నిధులను శిల్పకళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. వ్యవసాయం అంటే దండగ కాదు, పండగ అనుకునేలా చేస్తున్నామని సీఎం తెలిపారు. 30 నెలలుగా రైతు సంక్షేమం కోసం కృషిచేస్తున్నామని వివరించారు. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.

**సాగుకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ హక్కు**

25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలన్నీ మాఫీ చేశామన్న సీఎం, రుణమాఫీ కింద ఆర్నెళ్లలోనే రైతుల ఖాతాల్లో రూ.22,600 కోట్లు జమచేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదంటూ దుష్ప్రచారం చేశారని, సాగుకు ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పేటెంట్ హక్కని రేవంత్ రెడ్డి అన్నారు. ఉచిత కరెంట్?ను 2004 లోనే

## ఇక అన్నీ ఏసీ బస్సులే

- సీఎం విజయ్ కీలక నిర్ణయం..
- ఇకపై కొత్తగా కొనేవన్నీ ఏసీ బస్సులే
- సీఎం విజయ్ ఆదేశించారని వెల్లడించిన రవాణా మంత్రి
- మారుమూల ప్రాంతాలకూ బస్సు సౌకర్యమే లక్ష్యం
- ప్రయాణికుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి
- ఇటీవల 300 కొత్త బస్సులు ప్రారంభం

2



ఎమ్మెల్యే రాజాసింగ్‌కు

## భారీ ఊరట

ఆ కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు.. 2

బండి సంజయ్‌కు

## ఊరట..

2

కేసు కొట్టివేసిన కోర్టు

## ఓటు పోతే.. పథకాలూ పోవచ్చు..

'సర్'పై డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు

- ఓటు హక్కు కోల్పోవద్దని డీకే శివకుమార్ సూచన
- ఓటు లేకపోతే పథకాలపై ప్రభావం ఉంటుందని హెచ్చరిక
- కర్ణాటకలో మంగళవారం నుంచి ప్రత్యేక ఓటరు సవరణ ప్రారంభం
- జులై 29 వరకు ఇంటింటి సర్వే
- అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 'సర్'

రేపు తెలంగాణ కేబినెట్

## అత్యవసర భేటీ



2

- రేపు మధ్యాహ్నం 3 గంటలకు రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
- మంగళవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ
- ఉన్నతాధికారులంతా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు

## తెలంగాణలో సర్వర్లు డౌన్!

భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..

- రెండు రోజులుగా పనిచేయని సర్వర్లు!
- స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు
- కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
- మూడు నెలల్లో ఇది నాలుగోసారి
- సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు

2




హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వర్లు

## నిర్ణయం విజయ్‌దే

టీవీకే తరపున పోటీ వార్తలను ఖండించిన లారెన్స్

- ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమన్న నటుడు
- 60 మంది పిల్లల బాధ్యతలు చూస్తున్నట్లు వెల్లడి
- తల్లి సూచనతో వివరణ ఇచ్చినట్లు వెల్లడి
- నిర్ణయం విజయ్‌దేనని స్పష్టీకరణ

2



## ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్..

ఆదాయం పెంపే లక్ష్యంగా కీలక ఆదేశాలు

- రాష్ట్రంలో ఖనిజ నిల్వల గుర్తింపునకు మినరల్ మ్యాపింగ్ చేయాలని సీఎం ఆదేశం
- ఖనిజాలకు రాష్ట్రంలోనే విలువ జోడింపు ద్వారా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి
- అరుదైన ఖనిజాల వెలికితీతకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా పర్యవేక్షించాలని స్పష్టం

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అపారమైన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సమగ్రమైన 'మినరల్ మ్యాపింగ్' చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేవలం ముడి ఖనిజాలను వెలికితీయడమే కాకుండా, వాటికి రాష్ట్రంలోనే విలువ జోడించే (వాల్యూ

# ఇక అన్నీ ఏసీ బస్సులే

మొదటి పేజీ తరువాయి

తమిళనాడులో ఇకపై ప్రభుత్వం కొనుగోలు చేసే కొత్త బస్సులన్నీ ఎయిర్ కండిషనింగ్ సౌకర్యంతోనే ఉండనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విజయ్ తమిళన్ పార్థిబన్ తెలిపారు.ప్రజలు సౌకర్యంగా ప్రయాణించేలా ప్రజారవాణా వ్యవస్థను ఆధునికీకరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పార్థిబన్ తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం చేరాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. ప్రతి కొత్త బస్సులో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలని, ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రయాణించే అవకాశం కల్పించాలని సూచించినట్లు వెల్లడించారు. ఇటీవల విజయ్ ప్రభుత్వ బస్సులో ప్రయాణించిన విషయం తెలిసిందే.ఇటీవలే ముఖ్యమంత్రి విజయ్ 300 కొత్త ప్రభుత్వ బస్సులను ప్రారంభించారు. రూ.127.21 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు. ఇందులో 164 డీజిల్ బస్సులు, 136 బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా తయారైన సీఎన్‌జీ బస్సులు ఉన్నాయి. ప్రజారవాణాను మరింత ఆధునికంగా మార్చడంతో పాటు ప్రతి ప్రాంతానికి మెరుగైన బస్సు సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ఓటు పోతే ప్రభుత్వ పథకాలూ పోవచ్చు..

మొదటి పేజీ తరువాయి

ప్రారంభమైన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని ప్రజలను కోరారు. ఓటు హక్కు కోల్పోతే భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు.కర్ణాటకలో మంగళవారం నుంచి సర్ ప్రారంభమైంది. జులై 29 వరకు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగనుంది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ "ఓటు హక్కు అంటే జీవించే హక్కు" అని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో 'సర్' ఆధారంగా అర్హత లేని రేషన్ కార్డుదారులను తొలగించే చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఇదే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. అందుకే ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. దీన్ని ఆన్‌లైన్‌తో పాటు సేవా కేంద్రాల ద్వారా కూడా పొందే అవకాశం కల్పించింది. ఓటరు వివరాల ధ్రువీకరణలో ఇది నివాస ఆధారంగా ఉపయోగపడనుంది.ఈ దశలో ఎలాంటి పత్రాలు తీసుకోబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఫారం పూర్తిగా నింపి సంతకం చేసి అధికారులకు అందజేయాలని ఓటర్లను కోరింది. మొత్తం ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని అధికారులు తెలిపారు.ఆగస్టు 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానుంది. సెప్టెంబర్ 4 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 7న ప్రకటించనున్నారు.

# నిర్ణయం విజయ్‌దే

మొదటి పేజీ తరువాయి

తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ప్రచారానికి నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తెరదించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని పార్టీ తరఫున తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయబోతున్నానన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు.ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదానికి దారితీయడంతో లారెన్స్ కొత్త వీడియో విడుదల చేశారు. తన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. తన తల్లి, సన్నిహితులు, తన సేవా సంస్థ సభ్యుల సూచనతోనే ప్రజలకు వివరణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా గత 20 ఏళ్లుగా తాను ఆర్థికంగా, వైద్యపరంగా ఆదుకుంటున్న రాజగోపాల్ అనే దివ్యాంగుడిని పరిచయం చేశారు. అతడితో జరిగిన అనుభవాలను వివరించిన లారెన్స్, ఒకరికి సేవ చేయడమే ఎంత బాధ్యతతో కూడుకున్నదో చెప్పారు. ప్రస్తుతం దాదాపు 60 మంది పిల్లల విద్య, సంరక్షణ బాధ్యతలను కూడా తానే చూసుకుంటున్నానని వెల్లడించారు.కొన్ని రోజుల క్రితం తాను ఆదుకున్న పిల్లలంతా కలిసి ఫాదర్స్ డే సందర్భంగా తనను సత్కరించారని, అది జీవితంలో మరచిపోలేని క్షణమని చెప్పారు. ప్రజల ప్రేమ వల్లే ఈ స్థాయికి వచ్చానని, తనపై వస్తున్న విమర్శలు వ్యక్తిగతంగా ఎంతో బాధించాయని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో తన తల్లి కూడా తీవ్ర ఆవేదనకు గురై, రాజకీయాలకు దూరంగా ఉండాలని కోరిందన్నారు.రాజకీయాల్లోకి రావాలా వద్దా అని ప్రజలనే అడిగానని, అందులో తప్పేముందని కూడా ప్రశ్నించారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చింది ప్రజలేనని, అందుకే వారి అభిప్రాయానికి విలువ ఇస్తానన్నారు.తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానన్న ప్రచారాన్ని లారెస్ట్ ఖండించారు.ఆ నిర్ణయం పూర్తిగా విజయ్ తీసుకోవాల్సిన విషయమని చెప్పారు. ఆ నియోజకవర్గంలో చాలా కాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు ఉన్నారని, వారి కష్టాన్ని పక్కనబెట్టి తాను ముందుకు రావాలని అనుకోవడం లేదన్నారు.ప్రస్తుతం 'బెంజ్', 'కాంచన 4' చిత్రాల షూటింగ్‌లో బిజీగా ఉన్నానని, త్వరలోనే తన రాజకీయ భవిష్యత్‌పై పూర్తి వివరాలు వెల్లడిస్తానని లారెన్స్ చెప్పారు.

# 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు.ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరఫున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు.ఈ ఘటన సామూహిక హత్య అని, 818 నూకి అనుమతి తీసుకుని 1777 నూ నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ చీూజ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

మొదటి పేజీ తరువాయి

పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు

# రేపు తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర కేబినెట్ అత్యవసరంగా భేటీ కానుంది. రేపు(జులై 2వ తేదీన) మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగబోతోంది. సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ హాల్‌లో జరిగే ఈ 34వ మంత్రిమండలి భేటీకి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈరోజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో సచివాలయంలో పరిపాలనా పరమైన హడావుడి మొదలైంది. ప్రభుత్వంలోని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తమ తమ శాఖలకు సంబంధించిన అజెండా అంశాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఈ ప్రతిపాదనలను తెలుగు అనువాదంతో సహా ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంటకల్లా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు పంపాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఏ శాఖలోనైనా ఎలాంటి అజెండా అంశాలు లేకపోతే.. 'నిల్' రిపోర్టునైనా సరే నిర్ణీత సమయానికి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.మరోవైపు, సమావేశం జరిగే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా గట్టి చర్యలు చేపట్టింది. కేబినెట్ భేటీ ముగిసే వరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, కార్యదర్శులందరూ కచ్చితంగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రొటోకాల్ డైరెక్టర్, హార్టికల్చర్ డైరెక్టర్, ట్రాన్స్‌లేషన్స్ డైరెక్టర్, TGTS యూనిట్ మేనేజర్లు సమావేశానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు.

# ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్..

మొదటి పేజీ తరువాయి

యాడిషన్) ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయంతోనే రెవెన్యూ మిగులు సాధిస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ ఖనిజ సంపదకు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీ ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనిపై నిపుణులతో అధ్యయనం చేయించి, ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలి" అని అన్నారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా వంటి ఖనిజాలకు ఇక్కడే విలువ జోడింపు ప్రక్రియలు జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

అరుదైన ఖనిజాలపై ప్రత్యేక దృష్టి

ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాల్లో కీలకంగా ఉపయోగపడే అరుదైన భూ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్)పై సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీ, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో లభ్యమయ్యే ఈ ఖనిజాల కోసం ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ వంటి అత్యంత విలువైన ఖనిజాల నిల్వలను కచ్చితంగా అంచనా వేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలోని జొన్నగిరి, చిత్తూరు జిల్లా చిగురుగుంట ప్రాంతాల్లో ఉన్న బంగారం నిల్వలపై మరింత లోతుగా అధ్యయనం చేసి, ఇతర బ్లాకుల్లోనూ అన్వేషణ జరపాలని గనుల శాఖకు సూచించారు. రాష్ట్రంలో మొత్తం 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్, ఇతర విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు.

టెక్నాలజీతో ఇసుక పర్యవేక్షణ

ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఇసుక విధానంలో పారదర్శకతకు, అక్రమాలకు తావులేకుండా చూడటానికి టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. "ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఇది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే" అని స్పష్టం చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, శాటిలైట్ చిత్రాల ద్వారా నిరంతర నిఘా, ఇసుక రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం సమకూరేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కు ఊరట..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఊరట లభించింది. ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు బండి సంజయ్‌పై నమోదైన కేసును కొట్టివేసింది.హుజూరాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ఓటుకు రూ.25 వేల వరకు ఇస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. అలాగే ఓటర్లకు రూ.5 వేల చొప్పున ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకుంటున్నారని కూడా ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యల నేపథ్యంలో హుజూరాబాద్ పోలీసులు బండి సంజయ్‌పై ఐపీసీ సెక్షన్లు 188, 171సీ, 505(2)తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 123(3ఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు భారీ ఊరట..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, జూన్ 30: 2022 నాటి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టీ రాజాసింగ్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును హైదరాబాద్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలించిన కోర్టు.. రాజాసింగ్‌పై మోపిన ఆరోపణలు ఏవీ సరైనవి కావని నిర్ధారించింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తుది తీర్పును వెలువరించింది.2022, ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నిర్వహించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. మునావర్ షోను నిరసిస్తూ యూట్యూబ్ ద్వారా ఒక వీడియోను విడుదల చేశారు. ఆ వీడియో దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారంటూ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అందాయి. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనపై ఐపీసీ సెక్షన్లు 153ఆ(ఖ)(ఎ), 295ఆ , 504, 505(2), 506 కింద కేసులు నమోదయ్యాయి.2022 ఆగస్టు 23వ తేదీన పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే, అరెస్ట్ ప్రక్రియలో పోలీసులు సరైన నిబంధనలు పాటించలేదంటూ స్థానిక కోర్టు రిమాండ్‌ను తిరస్కరించింది. ఆయనను వెంటనే విడుదల చేసింది. రాజాసింగ్ విడుదల తర్వాత నగరంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారనే కారణంతో, అప్పటి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 2022, ఆగస్టు 25వ తేదీన మంగళ్‌హాట్ పోలీసులు రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశారు. దీంతో రాజాసింగ్ 77 రోజుల పాటు జైలులో ఉన్నారు.

# వరిసాగు తగ్గించి మెట్టపంటలు వేసుకోండి

మొదటి పేజీ తరువాయి

వైఎస్?ఆర్? మొదలు పెట్టారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్? కోసం రూ.36 వేల కోట్లు చెల్లించామని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఏటా వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతుబీమా కోసం ఏటా రూ.3,500 కోట్లు చెల్లించామని చెప్పారు. వేలకోట్ల కమీషన్ల కోసం హడావుడిగా ఒక్క కాళేశ్వరం కట్టారని కేసీఆర్?పై రేవంత్ రెడ్డి ఆరోపించారు.

రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారు


ఉమ్మడి రాష్ట్రాన్ని 19 మంది ముఖ్యమంత్రులు పాలించారని, వారు చేసిన అప్పు రూ.60 వేల కోట్లు మాత్రమేనని రేవంత్? తెలిపారు. అయితే తెలంగాణ వచ్చాక కేసీఆర్ చేసిన అప్పు రూ.8.11 లక్షల కోట్లకు చేరిందన్నారు. అప్పుల ఊబిలో మునిగిన రాష్ట్రాన్ని తనకు అప్పగించారన్నారు. ఎన్నికల ముందు రూ.6 లక్షల కోట్లు అప్పు ఉందని తాము భావించామని, పదవి చేపట్టి లెక్కలు తీస్తే గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయన్నారు. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్‌లకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్నేళ్లుగా జీతాలు వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు తనకు చెప్పారన్నారు.మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది : రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరం అయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. బోరు కింద పంట పండితే కూడా కాళేశ్వరం మహిమ అని మోసం చేశారని మండిపడ్డారు. కూలిన కాళేశ్వరం నుంచి మూడేళ్లుగా చుక్క నీరు కూడా తీసుకోలేదన్నారు. కాళేశ్వరం కూలినా ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారని సీఎం ప్రశ్నించారు. ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? పేదలకు డబుల్ బెడ్?రూం ఇళ్లు ఇచ్చారా? అని నిలదీశారు

# ప్రాణాలను కాపాడే డాక్టర్ దేవుళ్లకు వందనం..

**నేడు జాతీయ వైద్యుల దినోత్సవం....**

**ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో వారి అపారమైన సేవలు అమోఘం....**

**2026 థీమ్: "మాస్క్ వెనుక: స్వస్థత చేకూర్చేవారికి ఎవరు స్వస్థత చేకూరుస్తారు?"**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, తెలంగాణ బ్యూరో :** జూలై 1... దేశ ఆరోగ్య రక్షకులైన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపే ప్రత్యేకమైన రోజు. ప్రతి సంవత్సరం ఈ రోజున భారతదేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే )ను ఘనంగా నిర్వహిస్తారు. ప్రాణాలను కాపాడేందుకు రాత్రింబవళ్లు శ్రమించే వైద్యుల సేవలను స్మరించుకోవడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో వారి అపారమైన సేవలను గుర్తించి గౌరవించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం.

ఈ దినోత్సవాన్ని భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి సందర్భంగా నిర్వహించడం విశేషం. 1882 జూలై 1న జన్మించిన ఆయన 1962 జూలై 1న పరమపదించారు. వైద్యుడిగా, విద్యావేత్తగా, ప్రజా నాయకుడిగా ఆయన దేశానికి విశిష్ట సేవలు అందించారు. 1948 నుంచి 1962 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేస్తూ ప్రజారోగ్య సేవల విస్తరణ, వైద్య విద్యాభివృద్ధి, రాష్ట్ర అభ్యున్నతికి విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది.

**2026 థీమ్ ప్రత్యేకత:**

ఈ ఏడాది జాతీయ వైద్యుల దినోత్సవం థీమ్ "మాస్క్ వెనుక: స్వస్థత చేకూర్చేవారికి ఎవరు స్వస్థత చేకూరుస్తారు?". ఈ ఇతివృత్తం వైద్యుల మానసిక, భావోద్వేగ, శారీరక ఆరోగ్యంపై సమాజం దృష్టి సారించేలా చేస్తోంది. ప్రతిరోజూ ఎన్నో ప్రాణాలను కాపాడేందుకు పోరాడే వైద్యులు కూడా మనుషులేనని, వారికి కూడా విశ్రాంతి, మానసిక ప్రశాంతత, కుటుంబ సహకారం, సామాజిక మద్దతు అవసరమనే సందేశాన్ని ఈ థీమ్ బలంగా వినిపిస్తోంది.

**వైద్యుల సేవలు ఎందుకు అమూల్యం?:**

వైద్య వృత్తి కేవలం మందులు రాయడం లేదా శస్త్రచికిత్సలు చేయడం మాత్రమే కాదు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, రోగులకు ధైర్యం చెప్పడం, కుటుంబ సభ్యులకు ఆశను కల్పించడం, ఒత్తిడిని తట్టుకుని నిరంతరం సేవలు అందించడం వంటి ఎన్నో బాధ్యతలను వైద్యులు నిర్వర్తిస్తారు. అందుకే వైద్యులను సమాజం ప్రాణాలను కాపాడే దేవుళ్ళ గా గౌరవిస్తుంది.

**భారత ఆరోగ్య వ్యవస్థలో వైద్యుల పాత్ర:**

మార్చి 2026 నాటికి భారతదేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యులు ఉన్నారు. దేశంలో వైద్యుడు--జనాభా నిష్పత్తి 1:811గా ఉండటం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ) సూచించిన 1:1000 ప్రమాణం కంటే మెరుగ్గా ఉంది. అయినప్పటికీ పెరుగుతున్న జనాభా, కొత్త వ్యాధులు, ఆరోగ్య సేవలపై అధిక డిమాండ్ కారణంగా వైద్యులపై పని భారం కూడా గణనీయంగా పెరుగుతోంది.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వ్యాధులను గుర్తించి సరైన చికిత్స అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను వైద్యులు నిర్వర్తిస్తారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ సమాజ ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యులు పగలు, రాత్రి తేడా లేకుండా సేవలందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంతో పాటు, తల్లి-శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించి ఎంతో మంది ప్రాణాలను రక్షించారు. వైద్యులు కేవలం చికిత్స చేసే వారు మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజలకు మార్గనిర్దేశం చేసే ఆరోగ్య దూతలు కూడా. "వైద్యుడు కేవలం ఒక వృత్తి నిపుణుడు కాదు... ఆశను నింపే ఆత్మవిశ్వాసం, ప్రాణాలను కాపాడే మానవతా మూర్తి."

**తెలంగాణ ఆరోగ్య వ్యవస్థ:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు చేరేలా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రులు పనిచేస్తున్నాయి.బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నారు. గర్భిణుల సంరక్షణ, శిశు ఆరోగ్యం, టీకాల కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ, అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలు, ఆధునిక వైద్య పరికరాలు, జిల్లా ఆసుపత్రుల విస్తరణ ద్వారా ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారు. పెరుగుతున్న జనాభా, వైద్యుల కొరత వంటి సవాళ్లు ఉన్నప్పటికీ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

**ముగింపు:**

వైద్య వృత్తి అనేది కేవలం ఒక ఉద్యోగం కాదు.. అది మానవత్వానికి చేసే మహోన్నత సేవ. ప్రతి రోజు ఎన్నో ప్రాణాలను కాపాడేందుకు తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి సేవలందించే వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శం.ఈ ఏడాది జాతీయ వైద్యుల దినోత్సవం థీమ్ "మాస్క్ వెనుక: స్వస్థత చేకూర్చేవారికి ఎవరు స్వస్థత చేకూరుస్తారు?" వైద్యుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై కూడా ఉందనే విషయాన్ని గుర్తు చేస్తోంది.వైద్యుల సేవలను గౌరవించడం అంటే మానవత్వాన్ని గౌరవించినట్లే. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రతి వైద్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవలకు శిరసు వంచి వందనం చేద్దాం.

**"ప్రాణాలను కాపాడే ప్రతి వైద్యుడికి వందనం... మానవాళి ఆరోగ్య రక్షకులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు."**

**వ్యాసకర్త: వేల్పుల మహేందర్.**
**ఎం.ఎస్సి., ఎంఏ,**
**ఎం ఇడి.**
**అధ్యాపకులు.**
**సెల్: 99127 75834**



## క్షయవ్యాధి (టిబి) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, నారాయణఖేడ్ :** సమాజం నుండి క్షయ వ్యాధి (టిబి)ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజు నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని పంచగామ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "క్షయ వ్యాధి (టిబి) అవగాహన కార్యక్రమం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ... రెండు వారాలకు పైగా తగ్గని దగ్గు, రాత్రి పూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటివి టిబి వ్యాధి ప్రధాన లక్షణాలని, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత వైద్యం, పోషకాహారం: ప్రభుత్వ ఆసుపత్రులలో టిబి వ్యాధికి నిర్ధారణ పరీక్షలతో పాటు పూర్తి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే ఆర్థిక సహాయం, పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిబి వ్యాధి వచ్చిన వారు అధైర్యపడాల్సిన అవసరం లేదని, డాక్టర్ల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా కోర్సు పూర్తి అయ్యేంత వరకు మందులు వాడితే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని ఒక వైద్యుడిగా ఆయన భరోసా ఇచ్చారు. టిబి బాధితుల పట్ల వివక్ష చూపకుండా, వారిని ఆదరించి సకాలంలో వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, యువత, వైద్య సిబ్బంది కలిసి గ్రామాన్ని "టిబి రహిత గ్రామం"గా మార్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్లోళ్ల విఠల్ రెడ్డి వెంకట్ రెడ్డి గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నెగుండ్లలో మౌలిక వసతుల బలోపేతానికి అడుగు

**సైడ్ కాలువ నిర్మాణ పనులకు శ్రీకారం**



**హైదరాబాద్ పల్స్, జూన్ 30, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ మండలం, కన్నెగుండ్ల, గ్రామంలో వర్షాకాలంలో తరచూ ఎదురయ్యే నీటి నిల్వ సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచే లక్ష్యంతో సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం రమ్య సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సైడ్ కాలువ నిర్మాణం అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. కాలువ నిర్మాణం పూర్తయితే వర్షపు నీరు సక్రమంగా పారిపోవడంతో రహదారులు దెబ్బతినకుండా ఉండటమే కాకుండా, గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు కూడా గణనీయంగా మెరుగుపడతాయని వివరించారు. గ్రామాభివృద్ధి పనులు కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని గ్రామపంచాయతీ లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. చేపట్టిన పనులను నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పనుల ప్రారంభ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల స్వామి, వార్డు సభ్యులు గడ్డం బాబు, జానపాటి అంజయ్య, తోట సతీష్, బండారు మధు, బండారు నరేష్, చిలక రాంచంద్రయ్య, బండారి పాపులు, జానపాటి వీరభద్రం, జానపాటి ముతిష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30:** బీరంగూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం ఒక అపార్ట్మెంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రతి అపార్ట్మెంట్ విధిగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లో భారీగా గంజాయి పట్టివేత ఒడిశా నుండి ఉత్తర ప్రదేశ్ తరలిస్తుండగా పట్టుబడ్డ నిందితులు ఒక బాలుడుతో సహా ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ వారి వద్ద నుండి 525 కేజీలు గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, ఐదు సెల్ ఫోన్లు 10,500 నగదు, స్వాధీనం చేసుకున్న ఈగల్ ఫోర్స్ పోలీసులు మరో నలుగురు వ్యక్తులు పరారీ లో ఉన్నట్లు తెలిపిన ఈగల్ ఫోర్స్ పోలీస్ పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 2.65 కోట్లని అధికారుల వెల్లడి, కంటైనర్ లో ప్రత్యేకంగా నిర్మించిన రహస్యగదిలో గంజాయి సరఫరా గుట్టు రట్టు, స్వాధీనం చేసుకున్న కంటైనర్ లారీని ఐటిసి కర్మాగారం లారీ యార్డులో భద్రపరిచిన బూర్గంపహాడ్ పోలీస్.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..వానాకాలం రైతు భరోసా నిధుల విడుదల ప్రారంభం



**హైదరాబాద్ పల్స్, జూన్ 30, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వానాకాలం సాగు కోసం నిధుల విడుదల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించేలా వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చిలుకోడు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు, రైతులకు అందిస్తున్న సహాయ సహకారాలపై అధికారులు వివరించారు. అదేవిధంగా గొల్లచెర్ల, అమ్మపాలెం రైతు వేదికలలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు రైతు భరోసా పథకం ప్రయోజనాలు, వానాకాలం సాగు సన్నాహాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగు పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. చిలుకోడు రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆత్మ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు లెనిన్, అవినాష్, అనూష, పవన్, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా

# కలిసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల

**యాదాద్రి దేవస్థానం అభివృద్ధిలో భూములు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం.....**

**గంధమల్ల, బస్వపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు త్వరలోనే నిధుల విడుదల చేస్తాం సీఎం హామీ**

**సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల**





హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గంధమల్ల, బస్వపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులకు త్వరలోనే నిధుల విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు, అదేవిధంగా యాదాద్రి దేవస్థానం అభివృద్ధిలో భూములు కోల్పోయిన వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకొని వెళ్లగా ప్రత్యేక మైన నిధులు ఇచ్చి. ఆలేరు నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, సాగునీటి వసతుల మెరుగుదలతో పాటు ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగగా, ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు

# గోధుమవాగు బ్రిడ్జిపై గుంతల మరమ్మత్తులు ముమ్మరం

**నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం సరికాదు**

**యేండ్ల తరబడి బ్రిడ్జీపై దుస్థితి నెలకొంది**

**యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులను పూర్తి చేయాలి**

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** పట్టణపరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై ఏర్పడిన గుంతల మరమ్మత్తులు ముమ్మరంగా సాగుతున్నాయని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం పరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతోపాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో మున్సిపల్ శాఖ ద్వారా మరమ్మత్తు పనులకు ఆదేశించారు. ఈ మేరకు మేయర్ మూడ్ గణేష్ మంగళవారం అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జీపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నా నేషనల్ హైవే అధికారులు ఘోరంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తమ భాధ్యతను విస్మరించారని అన్నారు. యేండ్ల తరబడి ఈ దుస్థితి నెలకొనడం వల్లే తాము రంగంలోకి దిగాల్సి వచ్చిందని, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన ఈ మరమ్మతు పనులకు ఆదేశించామని స్పష్టం చేశారు. వాహనదారులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, కూరపాటి సుధాకర్, జి వెంకటేశ్వర్లు, నాయకులు ఎండి యూసుఫ్, ధర్మరాజు, పి సత్యనారాయణాచారి తదితరులు వున్నారు

# పాల సంఘం చైర్మెన్ గా ఐదవసారి చిర బోయిన రాజయ్య ఎన్నిక...



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామ కొత్త కాలనీ లోని పాల సంఘం (మధర్ డైరీ) చైర్మెన్ గా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య ఐదవసారి ఎన్నికయ్యారు. 32 మంది ప్రొడ్యూసర్ (పాల సభ్యులు)లు గల పాల సంఘంలో ఇద్దరు డైరెక్టర్ లకు రిటైర్డ్ ఉద్యోగి చామకూర దామోదర్ రెడ్డి ఎన్నికలు నిర్వహించగా బడికే ఉపేందర్, పల్లా మహేందర్ రెడ్డి లు గెలుపొందడం చైర్మెన్ కు ఎన్నిక నిర్వహించగా ఇంతకు ముందు కూడా పాల సంఘం కు చైర్మెన్ గా ఉన్న చిర బోయిన రాజయ్య ను 9 మంది డైరెక్టర్ లు కలిసి నూతన చైర్మెన్ గా ఐదవసారి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిర బోయిన రాజయ్య మాట్లాడుతూ.... ఇక్కుర్తి పాల సెంటర్ కు మరోసారి చైర్మెన్ గా ఎన్నుకున్నందుకు పాల రైతులకు, డైరెక్టర్ లకు అభినందనలు తెలిపారు. ఇక్కుర్తి పాలసంఘం రైతుల, పాల సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాల రైతుల 14 పెండింగ్ బిల్లులను ఇవ్వడంలో మధర్ డైరీ తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, పెండింగ్ బిల్లు నెలల తరబడి రాకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలో పేద, సామాన్య, మధ్యతరగతి రైతు కుటుంబాలు ఎంతో ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఈ ప్రతికూల పరిస్థితులలో రైతులకు అండగా నిలబడిందని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, ఆలేరు పాల సెంటర్ గేట్ ముందు ప్రభుత్వం, మధర్ డైరీ పెద్దల దృష్టికి పోయే విధంగా పెద్ద ఎత్తున అఖిల భారత రైతు. కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) ధర్నా నిర్వహించిందని, ఆలేరు పాల శీతలీకరణ కేంద్రంలో రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా ఏ.ఐ.కే.ఎం.ఎస్ క్రియాశీలక పాత్రను పోషించిందని ఫలితంగా పాల రైతులకు పెండింగ్ లో ఉన్న 14 పెండింగ్ బిల్లులలో 3,4 బిల్లులను విడుదల చేయడం జరిగిందని గుర్తుచేశారు. పాల రైతుల ఎలాంటి సమస్య అయినప్పటికీ ప్రతినిత్యం అందుబాటులో ఉండి పరిష్కరించుటకు కృషి చేస్తానని, పాల రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా చూస్తానని అన్నారు

# భారత్ ఆధ్యాత్మికతకు నిలయం..!

**- సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ : మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి స్వామి.**

**- వైభవంగా శ్రీ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాలు.**

**- ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందిన ఎమ్మెల్యే మాణిక్‌రావు.**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, జహీరాబాద్ :** భారతదేశం పుణ్యభూమి, దేవతలు సంచరించిన దివ్యభూమి అని తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి స్వామి, ధనశ్రీ పీఠాధిపతి రాచయ్య స్వామి అన్నారు. మంగళవారం ఝరాసంగం మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పునర్నిర్మాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన రుద్ర యజ్ఞం పీఠాధిపతులు, వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభలో పీఠాధిపతులు మాట్లాడుతూ... భారతీయ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తితో ముందుండాలని సూచించారు. అలాగే టీవీలు, సినిమాలు, సెల్‌ఫోన్‌ల వినియోగాన్ని తగ్గించి ఆధ్యాత్మికత, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జహీరాబాద్, ఝరాసంగం మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసి



# జంట భూకంపాలతో వెనెజువెలా అతలాకుతలం.. 1700 మంది మృతి.. 50 వేల మంది మిస్సింగ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30 :** గత వారం సంభవించిన రెండు వరుస భూకంపాలతో వెనెజువెలా అతలాకుతలమైంది. ఈ ప్రకృతి ప్రకోపానికి భారీ భవంతులు నేలమట్టమయ్యాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వెతికే కొద్దీ శిథిలాల నుంచి మృతదేహాలు కుప్పలు తెప్పలుగా బయటపడుతున్నాయి. ఈ క్రమంలో మరణించిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జంట భూకంపాల వల్ల 1,719 మంది మరణించినట్లు వెనెజువెలా నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు జోర్గే రోడ్రిగ్జ్ తెలిపారు. దాదాపు 50,000 మంది గల్లంతైనట్లు పేర్కొన్నారు. 775 భవనాలు దెబ్బతిన్నట్లు చెప్పారు. వాటిలో 189 భవనాలు పూర్తిగా కూలిపోయాయని వెల్లడించారు. అయితే పదివేల ఇళ్లు దెబ్బతిన్నాయని లేదా పూర్తిగా ధ్వంసమయ్యాయని శాటిలైట్ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. గత బుధవారం సాయంత్రం నిమిషాల వ్యవధిలో రెండు అత్యంత శక్తివంతమైన భూకంపాలు వణికించిన విషయం తెలిసిందే. రిక్టర్‌స్కేలుపై వీటి తీవ్రత 7.1, 7.5గా నమోదయింది. దీంతో రాజధాని కారకాస్‌తోపాటు దేశంలోని పలు నగరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భూ ప్రకంపనల ధాటికి కారకాస్‌లో పలు భవనాలు కుప్పకూలాయి. లా గుఐరా ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ కష్ట సమయంలో ప్రపంచ దేశాలు వెనెజువెలాకు ఆపన్న హస్తం అందిస్తున్నాయి. దాదాపు 24 దేశాలు 521 టన్నుల మానవతా సాయాన్ని, సహాయక బృందాలను, రెస్క్యూ టీమ్స్‌ను పంపించాయి. ఈ భూ ప్రకంపనల కారణంగా దాదాపు 67.6 లక్షల మంది ప్రజలు ప్రభావితమై ఉండొచ్చని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అంచనా వేసింది. ఈ విపత్తులో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి...

**రైతు భరోసా నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాష్ట్ర** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రోజు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమన్నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, ఆర్డీఓ, వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓ దీనకర్, ఏఓ మల్లేష్ మరియు వార్డు కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు వేదిక ఆవరణలో పెద్ద సంఖ్యలో రైతులు మరియు మహిళలు పాల్గొన్నారు. జేసీ భాస్కర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం వల్ల రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయం అందుతుందని, ఇది వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన : ఇంజ మహేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం నూతన తహసిల్దార్ జి.రవికుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగాళ్ళ కృష్ణ, ఇంజ శ్రీరాములు, ఇంజ ఎలేందర్, చేర్యాల చందు తదితరులు పాల్గొన్నారు.

# వెనెజువెలాలో భారత నావికుడు మృతి.. అంతర్గత అవయవాలు మాయం!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, వెబ్ డెస్క్ :** వెనెజువెలాలో భారతీయ నావికుడు రాకేష్ చౌహాన్ అనుమాస్పద స్థితిలో మృతి చెందడం, ఆ తర్వాత ఆయన డెడ్ బాడీలో అంతర్గత అవయవాలు మాయమవ్వడం తీవ్ర సంచలనం రేపింది. ఇటీవల అధికారులు ఆయన మృతదేహాన్ని భారతదేశానికి తీసుకువచ్చినప్పుడు, శరీరంలో కీలకమైన అవయవాలు లేకపోవడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఉదంతంపై ఫెడరేషన్ ఆఫ్ సీఫేరర్స్ యూనియన్స్ ఆఫ్ ఇండియా స్పందించింది. విదేశాల్లో ఉన్న భారతీయ నావికుల రక్షణను ప్రస్తావిస్తూ, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖను డిమాండ్ చేసింది. సాధారణంగా అంతర్జాతీయంగా మృతదేహాలను ఇతర దేశాలకు తరలించేటప్పుడు 'ఎంబాల్మింగ్' అంటే మృతదేహం పాడవకుండా చేసే ప్రక్రియ కోసం కొన్ని అవయవాలను తొలగించే పద్ధతి ఉన్నప్పటికీ, ఈ కేసులో అసలు ఏం జరిగిందనేది పూర్తి నివేదిక వస్తేనే స్పష్టమవుతుంది. ప్రస్తుత పరిస్థితిలో ఈ ఘటనపై నిజాలు నిగ్గుతేల్చడానికి భారతదేశంలో రీ-పోస్ట్‌మార్టం నిర్వహించడం అత్యంత కీలకంగా మారనుంది. దీని ద్వారా ఏయే అవయవాలు తొలగించబడ్డాయో ఆధారాలు లభిస్తాయి. భారత విదేశాంగ శాఖ వెనెజువెలా ప్రభుత్వంతో దౌత్యపరమైన చర్చలు జరిపి, అక్కడి స్థానిక అధికారుల నుండి పూర్తి స్థాయి దర్యాప్తు నివేదికను తెప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతో

# పాకిస్థాన్ మాకొద్దు.. అవసరమైతే ఇండియా సాయం అడుగుతాం: పీవోకే ప్రజల సీరియస్ వార్నింగ్!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30 :**
పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో పరిస్థితులు పూర్తిగా చేయిదాటిపోతున్నాయి. ఇస్లామాబాద్ కబంధ హస్తాల నుంచి విముక్తి కావాలంటూ రావల్‌కోట్ లో గత 22 రోజులుగా వేలాది మంది ప్రజలు రోడ్లెక్కి భారీ ఆందోళనలు చేస్తున్నారు. మంగళవారం ఈద్గా మైదానంలో జరిగిన నిరసన కార్యక్రమంలో తాము పాకిస్థాన్‌లో భాగం కాదని, తాము అవసరమైతే ఇండియాతో సంబంధాలు మెరుగుపరుచుకుంటామని స్థానిక నాయకులు పాక్ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు.

**అణచివేత, ఇంటర్నెట్ బ్యాన్:**
గత కొన్నేళ్లుగా పీవోకేలో నెలకొన్న దారుణమైన పాలన, ఆర్థిక సంక్షోభం, పెరిగిన ధరలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నిరసనలను అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం జూన్ 5 నుంచి ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. అయితే, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నేత సర్దార్ అమన్ ఖాన్ నేతృత్వంలో ఈ ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చింది. ప్రజలను భయపెట్టేందుకు పాక్ అధికారులు గత రెండు వారాలుగా ఆహారం, నిత్యావసరాల సరఫరాను కూడా బ్లాక్ చేశారు.

**'మాకు పాకిస్థాన్ అవసరం లేదు'**
నిరసనకారులను ఉద్దేశించి అమన్ ఖాన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "పి ఓ కే పాకిస్థాన్‌లో భాగం కాదు. మాకు పాకిస్థాన్ అవసరం లేదు, నిజానికి పాకిస్థాన్‌కే మేం చాలా అవసరం" అని ఆయన తేల్చి చెప్పారు. జూన్ 9 నుంచి లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద జీరో పాయింట్ దగ్గర మహిళలు, పిల్లలతో సహా వేలాది మంది ధర్నా చేస్తున్నారు. "మమ్మల్ని ఆకలితో చంపాలని చూస్తున్నారు. మాకు మీ రేషన్ అక్కర్లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. వేరే దారుల ద్వారా ఇండియా వైపు చూస్తాం. మమ్మల్ని ఆ పరిస్థితికి నెట్టకండి. మా మీద పెత్తనం చేయడానికి ఏ డిక్టేటర్‌నూ మేం అంగీకరించం" అని అమన్ ఖాన్ హెచ్చరించారు.

**పీవోకే ఎందుకు భగ్గుమంటోంది?**
ఈ ఆందోళనలు రాత్రికి రాత్రే మొదలైనవి కావు. పీవోకేలో భారీగా జలవిద్యుత్ ఉత్పత్తి అవుతున్నప్పటికీ.. దానిని పాకిస్థాన్ ప్రావిన్సులకు తరలించి స్థానికులకు మాత్రం భారీ కరెంటు బిల్లులు వడ్డిస్తున్నారు. గోధుమలు, పిండి, కరెంటుపై సబ్సిడీ ఇవ్వాలని స్థానికులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో పాటు 38 ప్రధాన డిమాండ్లతో స్థానికులు పోరాడుతున్నారు. దీనికి తోడు, పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల రావల్‌కోట్, మీర్పూర్ ప్రజలను "అసలైన కశ్మీరీలు కాదు" అని కించపరుస్తూ మాట్లాడటం ఈ మంటలకు ఆజ్యం పోసింది. నిరసనలను టెర్రరిజం చట్టాల కింద అణచివేస్తూ.. జేఏఏసీ నేతలపై కేసులు పెడుతున్న పాక్ ప్రభుత్వ తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 2022 నాటి కేసులో రాజాసింగ్ నిర్దోషిగా విడుదల

## ఎంఐఎం, బీఆర్ఎస్ లపై కోర్ట్ సెన్సేషనల్ కామెంట్స్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, తెలంగాణ డెస్క్:**
నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు ఎంఐఎం పార్టీ ఒత్తిడికి తలొగ్గి తనపై పీడీ యాక్ట్ ప్రయోగించారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. మతాధినేతల పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై నమోదైన కేసులో ఇవాళ ఆయన నాంపల్లి కోర్టు నుంచి నిర్దోషిగా విడుదలయ్యారు. కేసులో తీర్పు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంఐఎం పార్టీ చెప్పిన విధంగా తనపై తప్పుడు కేసులు బనాయించారని ఫైర్ అయ్యారు. 2022లో ఎవరో దేవుడిపై తాను వ్యాఖ్యలు చేశానంటూ తనపై అన్యాయంగా కేసు నమోదు చేశారని అన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు ఎంఐఎం పార్టీ ఒత్తిడికి



లొంగిపోయి తనపై పీడీ యాక్ట్ ప్రయోగించారని ధ్వజమెత్తారు. దాదాపు 77 రోజుల పాటు తనను జైల్లో పెట్టారని గుర్తు చేశారు. నాటి ప్రభుత్వం కథను పూర్తిగా మార్చేసి, వేర్వేరు పోలీస్ స్టేషన్లలో తనపై కావాలనే తప్పుడు కేసులు నమోదు చేయించిందని రాజాసింగ్ మండిపడ్డారు.

**చివరకు న్యాయమే గెలిచింది..**
ఎవరు తనపై ఎన్ని కుట్రలు చేసినా.. చివరకు న్యాయమే గెలిచిందని రాజాసింగ్ అన్నారు. మొదటి నుంచి ఒకటే చెబుతున్నా.. ఎవరి మతపరమైన భావాలు, దేవుళ్లను కించపరిచేలా తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. తనకు న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని.. అది ఈరోజు నిజమైందన్నారు. నాటి కేసులో కోర్టు తనను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పునివ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇక అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కాకుండా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తనపై పలు తప్పుడు కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. అయితే, గత కేసుల మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో నమోదైన ప్రతి తప్పుడు కేసు నుంచి కూడా తాను నిర్దోషిగా బయటకు వస్తాననే నమ్మకం తనకు ఉందని రాజాసింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## పిజిఎస్ఎఐ జాతీయ ఉపాధ్యక్షుడిగా

# దరిపల్లి ప్రవీణ్ కుమార్ నియామకం...

### ప్రియాంక గాంధీ సంఘటన ఆర్గనైజేషన్ ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేస్తా...

### పిజిఎస్ఎఐ జాతీయ ఉపాధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పిజిఎస్ఎఐ) సంస్థ జాతీయ నాయకత్వం, దరిపల్లి ప్రవీణ్ కుమార్ ని జాతీయ ఉపాధ్యక్షుడు (మెయిన్ బాడీ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక, విద్యా రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సేవ, విద్యా అభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కుమ్మర సామాజిక వర్గానికి చెందిన దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి ఈ పదవి దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... తనపై విశ్వాసం ఉంచి ఈ అత్యున్నత బాధ్యతను అప్పగించిన ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. "నాపై విశ్వాసం ఉంచి ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు గా నియమించిన జాతీయ అధ్యక్షులు కమల్జీత్ సింగ్ కి, జాతీయ నాయకత్వానికి, యువజన విభాగ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎం. అరుణ్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే నా నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ యమునా రెడ్డి తో కలిసి ప్రియాంక గాంధీ సంఘటన ఆర్గనైజేషన్ ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే దేశవ్యాప్తంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం మరియు సేవా భావనను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. "సంస్థ బలోపేతం – యువత సాధికారత – సామాజిక న్యాయం – ప్రజా సంక్షేమం" నా యొక్క ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థను గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ నియామకంపై రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుమ్మర సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ అందరి సహకారం, ఆశీస్సులతో సంస్థ అభివృద్ధికి నా వంతు సేవలను అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను." అని అన్నారు.





PGSAI - Priyanka Gandhi Sangthan All India

APPOINTMENT LETTER

REF No :- 3340
DATE :- 15-06-2026

Name :- Daripally Praveen
DESIGNATION :- National Vice President
WING :- Main Body
STATE :- Andhrapradesh
PIN CODE :- 508116
RECOMENDED BY :- SM ARUN KUMAR, National President Youth Wing, State President Tamilnadu, (Main Body) 99944 96660

Dear, Daripally Praveen,
We are Pleased To Appoint You as National Vice President, Main Body, In the Priyanka Gandhi Sangthan All India With Immediate Effect

Wish You a Bright Future, Expect You Will Convey The Ideology of Indian National Congress To The Masses and Contribute To Strenthing PGSAI Organization Under The Dynamic Leadership of Shri Malikaarjun Kharge Ji, Smt Sonia Gandhi Ji and Shri Rahul Gandhi Ji, Smt Priyanka Gandhi Vadra Ji.

Note You Have To Declare Your Executive in One Month,Otherwise You Will Be Expelled From Your Post Thank You............

Kamaljeet Singh
FOUNDER&NATIONAL PRESIDENT
PGSAI

AICC HQ :- Indira Bhawan,9A Kotla Marg, New Delhi - 110002, Near By 24 Akbar Road
OFFICE :- Tanda Road, Near Bulhowal, Hoshiarpur, Pin Code :- 146113, PH - 7719583810

# యూనిసెఫ్ హెచ్చరిక... దేశ పసిప్రాయానికి ప్రమాదం!

## 9 కోట్ల మంది చిన్నారులకు ముప్పు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30 :**
ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు సృష్టిస్తోన్న విపత్తులు పసివాళ్ల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో మారుతున్న పర్యావరణ పరిస్థితులు దేశంలోని కోట్లాది మంది చిన్నారుల మనుగడను, ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి తమ తాజా నివేదికలో స్పష్టం చేసిందని పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. యూనిసెఫ్ విడుదల చేసిన 'చిల్డ్రన్స్ క్లైమేట్ రిస్క్ రిపోర్ట్ 2026' ప్రకారం.. భారతదేశంలో దాదాపు 8.93 కోట్ల మంది చిన్నారులు (మొత్తం పిల్లల జనాభాలో 20.95 శాతం మంది) తీవ్రమైన వడగాల్పుల బారిన పడే భౌగోళిక ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అంతేకాదు, దేశంలోని 99.7 శాతం మంది పిల్లలు కనీసం ఏదో ఒక రకమైన వాతావరణ ఆధారిత పర్యావరణ విపత్తు ముప్పు పరిధిలోనే బతుకులీడుస్తున్నారని ఈ అంతర్జాతీయ నివేదిక హెచ్చరించింది.

**తీవ్రమైన ఎండలు.. అంతకంటే తీవ్రమైన కరవు!**
యూనిసెఫ్ గ్లోబల్ చైల్డ్ హజార్డ్ డేటాబేస్ ఆధారంగా విడుదలైన ఈ నివేదికలో భారతదేశానికి సంబంధించి పలు దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. వాతావరణ విపత్తుల తీవ్రత ఆధారంగా లెక్కించే స్కోరింగ్‌లో.. 'తీవ్రమైన ఎండల' విభాగంలో భారతదేశానికి 10 కి 10 (గరిష్ట) స్కోరు నమోదైంది. అంటే ప్రపంచంలోనే అత్యధికంగా




ఎండల తీవ్రతకు గురవుతున్న బాలలు భారత్‌లోనే ఉన్నారు. మరోవైపు, దేశంలో దాదాపు 39.2 కోట్ల మంది బాలలు (సుమారు 92%) విపరీతమైన ఉష్ణోగ్రతల మధ్య జీవిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో పాటు కరవు కూడా భారతీయ పిల్లల ఆహార భద్రతను, పౌష్టికాహారాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని నివేదిక పేర్కొంది. కరవు ముప్పులో భారత్ సాధించిన స్కోరు 8.84గా ఉంది.

**ఒకేసారి పలకరిస్తున్న మూడు విపత్తులు! నివేదికలోని అంశాల ప్రకారం..**
భారతదేశంలోని బాలలు కేవలం ఒకే ఒక పర్యావరణ ముప్పుతో కాకుండా, ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న పలు విపత్తులను ఒకేసారి ఎదుర్కొంటున్నారు. దేశంలోని సుమారు 55 శాతం మంది పిల్లలు (23.4 కోట్ల మంది కంటే ఎక్కువ) ఒకే సమయంలో కనీసం మూడు రకాల వాతావరణ ముప్పుల (ఉదాహరణకు: తీవ్రమైన ఎండలు, కరవు, వాయు కాలుష్యం) నడుమ బతుకుతున్నారు. భారతదేశంలో వాయు కాలుష్యం సైతం పిల్లల శ్వాసకోశ ఆరోగ్యాన్ని హరిస్తోంది. ఈ విభాగంలో దేశానికి 9.94 స్కోరు రావడం ఇక్కడి వాయు నాణ్యత స్థితికి అద్దం పడుతోంది.

'ఎక్స్‌పోజర్' అంటే ఏమిటి?
ఈ నివేదిక ప్రకారం ఒక బాలుడు లేదా బాలిక ఒక నిర్దిష్ట పర్యావరణ విపత్తు సంభవించే భౌగోళిక ప్రాంతంలో నివసిస్తుంటే, వారిని ఆ ముప్పునకు "గురవుతున్నట్లు" లెక్కిస్తారు. 'ఎక్స్‌పోజర్' అంటే సదరు విపత్తు వల్ల ఆ పిల్లాడికి అప్పటికే శారీరక హాని జరిగిందని కానీ, లేదా ఆ విపత్తు అప్పుడే సంభవించిందని కానీ అర్థం కాదు. కానీ భవిష్యత్తులో ఆ ప్రమాదం జరిగే అవకాశం అత్యధికంగా ఉందని అర్థం.

**ప్రత్యేక రక్షణ చర్యలు అవసరం!**
భారతదేశంలో స్థానిక, నగర స్థాయిల్లో 'హీట్ యాక్షన్ ప్లాన్స్' అమలు చేస్తున్నప్పటికీ, వాటిలో చిన్న పిల్లలు, పసికందుల వయసుకు తగినట్లుగా ప్రత్యేక రక్షణ చర్యలు కరువయ్యాయని యూనిసెఫ్ అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్రంగా చేసుకుని, రాత్రి వేళల్లో పెరిగే వేడిని తట్టుకునేలా, అలాగే చిన్నారుల శారీరక సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికలు మార్చాలని, పర్యావరణ అనుకూల విద్యా సంస్థలను నిర్మించాలని అంతర్జాతీయ పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# యాదగిరిగుట్ట అభివృద్ధికి 'తిరుమల మోడల్' : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, తెలంగాణ బ్యూరో :**
యాదగిరిగుట్ట (యాదాద్రి) పుణ్యక్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ భూములు, నిర్మాణాలపై ఆయన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు మార్కెట్ రేటు ప్రకారమే భూమి కేటాయించాలి. వివిధ మతాలు, కుల సంఘాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానాన్ని (పాలసీ) రూపొందించాలి. అయితే, భూమిపై శాశ్వత యాజమాన్య హక్కులు మాత్రం టెంపుల్ బోర్డు వద్దే ఉండాలి'. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయాలని ఆదేశించారు.

**గుట్టపై గెస్ట్ హౌస్ నిర్మాణాలు:**
గుట్టపై గెస్ట్ హౌస్‌ల నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల జాబితాను సిద్ధం చేసి, విడతల వారీగా అనుమతులు ఇవ్వాలని, ఇందుకు కూడా తిరుమల మోడల్‌నే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. అలాగే, ఆలయ నిర్మాణంపై ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, వారం రోజుల్లో తుది నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.
పర్యాటక రంగం – హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ పనులు
యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో అంతర్జాతీయ స్థాయి టూరిజం సర్క్యూట్‌గా మార్చాలని సీఎం పిలుపునిచ్చారు. ఇదే వేదికపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా రెండు సరికొత్త అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా, భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ మిషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు.

**మహిళా సంఘాలకు బంపర్ ఆఫర్**
మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని




సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను చాలా క్రమశిక్షణతో తిరిగి చెల్లిస్తున్నాయని ఆయన అభినందించారు. అందుకే మహిళా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా లాజిస్టిక్ పార్కులు, గోడౌన్లు, రైస్ మిల్లులను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని, వీటికి బ్యాంకుల ద్వారా పెద్ద ఎత్తున, విరివిగా రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

# రైతుల పేరుతో రేవంత్‌రెడ్డి కొత్త డ్రామాలు : హరీశ్‌రావు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, తెలంగాణ బ్యూరో :**
ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని, దాన్నుంచి ప్రజల దృష్టించి మరల్చేందుకు రైతుల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విమర్శించారు. రైతు భరోసా పేరుతో పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, రైతుల సమస్యలను పక్కన పెట్టి గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రభుత్వం చేసింది ఏమిటి? ఆయన ప్రశ్నించారు. అవే చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప కొత్తగా ఏమైనా ఒరిగిందా? అంటూ నిలదీశారు. ఒకే సభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే.. సీఎం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నాడని.. ఇద్దరిలో ఎవరి లెక్కలు నిజం? చేసింది లేదు కాబట్టే ఇష్టం ఉన్నట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82వేల కోట్లు అయితే.. జూన్ 2026 నాటికే రూ.1.56లక్షల కోట్లు, రూ.1.75లక్షల కోట్లు ఎలా ఖర్చు చేశారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అంటూ నిలదీశారు.

**అబద్ధాలు నిజాలు కావు..**
అబద్ధాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్పినంత మాత్రాన రైతులు నమ్ముతారా..? ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఓట్లు అడిగారని. ఇప్పుడు స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను మోసం చేయడం కాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వల్పకాలిక రుణాలకే పరిమితం చేస్తామని ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా?.. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమంటూ ధ్వజమెత్తారు. ఫేక్ ప్రచారం చేసుకోవడం కాదని, రైతులకు ఇచ్చిన హామీల అమలు కావాలన్నారు. లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో.. అన్నదాతను ఎలా మోసం చేసారో చర్చించేందుకు అసెంబ్లీ మాత్రమే కాదు.. ఏ వేదికలోనైనా తాము సిద్ధమేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# అర్ధరాత్రి కశ్మీరులో పాక్ నరమేధ వ్యూహం! 'ఆర్.డి.ఎక్స్' బాంబులతో అసిమ్ మునీర్ క్రూరత్వం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, సెంట్రల్ డెస్క్ :**
పాక్ ఆక్రమిత కాశ్మీర్ రక్తాశ్రువుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సామాన్య ప్రజలపై పాకిస్తాన్ సైన్యాధినేత అసిమ్ మునీర్ సైన్యం అత్యంత క్రూరమైన నరమేధానికి తెరలేపింది. శత్రు దేశాలపై ప్రయోగించే అత్యాధునిక డ్రోన్లను.. సొంత పౌరులపైకి పంపి, బాంబుల వర్షం కురిపించడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది. జూన్ 28 అర్ధరాత్రి దాటిన తర్వాత 12 నుంచి 1 గంటల మధ్య.. రావలకోట్ నగరంలో ఊహించని ఒక భయంకరమైన డ్రామా స్క్రీన్ ప్లేలా ఆవిష్కృతమైంది.
అర్ధరాత్రి ఆకాశం నుంచి ఊడిపడ్డ మృత్యువు!
ఆ సమయంలో వేలాది మంది నిరసనకారులు ఒకచోట చేరి టెంట్లు వేసుకుని శాంతియుతంగా కూర్చున్నారు. గాఢాంధకారంలో అకస్మాత్తుగా ఆకాశం నుంచి కొన్ని డ్రోన్లు దూసుకొచ్చాయి. నిరసన స్థలమే లక్ష్యంగా ఆ డ్రోన్ల నుంచి భారీ పేలుడు పదార్థాలను కిందకు జారవిడిచారు.

**అవామీ యాక్షన్ కమిటీ వెల్లడించిన వివరాల ప్రకారం..**
కిందపడిన ఆ వస్తువులు సాధారణమైనవి కావు.. నిమిషాల వ్యవధిలో వేలాది మందిని బూడిద చేయగల భయంకరమైన 'ఆర్.డి.ఎక్స్' టైమర్ బాంబులు! టైమర్లు టిక్ టిక్ మంటూ ప్రాణాలు తీసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, స్థానిక నిర్వాహకులు ప్రాణాలకు తెగించి ఆ బాంబులను గుర్తించారు. క్షణాల వ్యవధిలో వాటిని అక్కడి నుంచి తొలగించి, నిర్వీర్యం చేయడంతో ఊహించని ఒక మహా నరమేధం తృటిలో తప్పింది. దీనికి సంబంధించిన ఒళ్లు గగుర్పొడిచే వీడియో ఫుటేజ్‌ను కమిటీ విడుదల చేయడంతో పాక్ ఆర్మీ బండారం ప్రపంచం ముందు బట్టబయలైంది.

**కశ్మీరీల గొంతు నొక్కేందుకు ఇంటర్నెట్ బంద్.. ఆహార సరఫరా కట్!**
పి.ఓ.కె లో గత కొన్ని వారాలుగా నిప్పు కణికలాంటి



నిరసనలు ఎగసిపడుతున్నాయి. ద్రవ్యోల్బణం, కరెంట్ బిల్లుల బాదుడు, హక్కుల కాలరాశే ధ్యేయంగా ఇస్లామాబాద్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రజలు తిరగబడ్డారు. ఈ తిరుగుబాటు ప్రపంచానికి తెలియకుండా ఉండేందుకు జూన్ 5 నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలను పూర్తిగా బంద్ చేశారు.
ఇంతటితో ఆగని పాక్ సైన్యం..
నిరసనకారులను లొంగదీసుకోవడానికి క్రూరమైన వ్యూహాన్ని అమలు చేసింది. పలు ప్రాంతాలకు వెళ్లే ఆహార సరఫరాను, నిత్యావసరాలను నిలిపివేసింది. ఆకలితోనైనా అలమటించి పోరాటాన్ని ఆపేస్తారన్నది పాక్ ఆర్మీ క్రూర ఆలోచన. గతంలో జరిగిన ఘర్షణల్లో ఇప్పటికే డజన్ల కొద్దీ అమాయక పౌరులను సైన్యం కాల్చి చంపిందని స్థానిక గ్రూపులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**లొంగేదే లే.. ఇస్లామాబాద్ సరిహద్దుల్లో హై టెన్షన్!**
పాక్ ఆర్మీ ఎన్ని తుపాకులు గురిపెట్టినా, డ్రోన్లతో బాంబులు వేసినా కాశ్మీరీల పోరాట పటిమ తగ్గలేదు. ఆంక్షలను బద్దలు కొడుతూ రావలకోట్ లోని ఈద్గా మైదానంలో ఏకంగా 60,000 మందికి పైగా జనం రోడ్లపైకి వచ్చారు. "మా చావులైనా చూస్తాం కానీ.. ఇస్లామాబాద్ పాలకుల అరాచకాలకు లొంగేదే లేదు" అంటూ ఆకాశం బద్దలయ్యేలా నినాదాలు చేశారు. "మా సందేశం ఇస్లామాబాద్‌కు గట్టిగానే చేరింది.. ఈ యుద్ధంలో గెలిచేది ప్రజలే" అంటూ అవామీ యాక్షన్ కమిటీ నేత సర్దార్ లియాఖత్ హయత్ సింహనాదం చేశారు.మరోవైపు, నిరసనకారులను కలిసి మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని షాహిద్ ఖాకాన్ అబ్బాసీ, సెనేట్ ప్రతిపక్ష నాయకుడు మహమూద్ అచక్జాయ్ ల ప్రతినిధి బృందాన్ని కహూటా వద్దే సైన్యం బలవంతంగా అడ్డుకోవడంతో రాజకీయం మరింత వేడెక్కింది.

**లండన్ పార్లమెంట్ ముందు మార్చ్.. అంతర్జాతీయ స్థాయిలో దుమారం!**
పాక్ సైన్యానికి వ్యతిరేకంగా పి.ఓ.కె లో జరుగుతున్న ఈ పోరాటం ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైకి చేరింది. పాక్ ఆర్మీ చేస్తున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై గత వారం బ్రిటన్ పార్లమెంట్ వెలుపల భారీ నిరసన ప్రదర్శనలు జరిగాయి. అక్కడి నుంచి '10 డౌనింగ్ స్ట్రీట్' (బ్రిటన్ ప్రధాని నివాసం) వరకు బాధితులు భారీ మార్చ్ నిర్వహించారు. పిఓకే లో పాక్ ఆర్మీ సాగిస్తున్న అరాచకాలపై అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోవాలని, మానవతా దృక్పథంతో సహాయం అందించాలని ప్రవాస కాశ్మీరీలు ప్రపంచ దేశాలను అర్థిస్తున్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానం నూతన బోర్డు ఏర్పాటు...

**అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం....**
**బోర్డు సభ్యుల పదవీ కాలం.. రెండు సంవత్సరాలు....**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి నూతన బోర్డును ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం ప్రకారం సరికొత్త పాలక మండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**బోర్డు సభ్యురాలిగా కొణిదెల సురేఖ..**
అయితే, నూతన బోర్డుకు చైర్మన్‌గా ఎం. సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. బోర్డులో చైర్మన్‌తో పాటు సభ్యులుగా, ఎక్స్-అఫీషియో సభ్యులుగా మొత్తం 18 మందికి చోటు దక్కింది. సభ్యులుగా ఎన్నికైన వారిలో వినోద్ వెంకటస్వామి, ఎమ్మెల్యే సురేఖ, చిలపగారి విజయరాజం, విజయేందర్ తుల్లా, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గుండు మల్లయ్య, స్వాతి కాంతమణి, ఎం.రాఘవేందర్ రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఫౌండర్ ట్రస్టీ, ఎక్స్-అఫీషియో సభ్యులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, యాదగిరిగుట్ట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సీనియర్ ప్రధాన అర్చకులు ఈ బోర్డులో వ్యవహరిస్తారు. అనూహ్యంగా బోర్డులో సభ్యురాలిగా మెగాస్టార్ చిరంజీవి సతీమణి కొణిదెల సురేఖకు చోటు కల్పించారు.

**రెండేళ్ల పదవీ కాలం..**
ఎక్స్-అఫీషియో సభ్యులు, ఫౌండర్ ట్రస్టీ మినహా మిగిలిన నామినేటెడ్ సభ్యులు, చైర్మన్ పదవీ కాలం వారు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి రెండు సంవత్సరాల పాటు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అమల్లో ఉంటుంది. నూతనంగా నియమితులైన చైర్మన్, సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడానికి యాదగిరిగుట్ట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశించింది.

# భారత్ - ఆఫ్ఘనిస్థాన్ బాస్మతీ బియ్యం డీల్.. పాక్‌కు భారీ నష్టం..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 30 :**
భారత్ బాస్మతీ బియ్యం విషయంలో తరచుగా వార్తల్లో నిలుస్తుంటుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు బాస్మతీ బియ్యంను భారత్ ఎగుమతి చేస్తుంది. ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్ రూపంలో ఒక ప్రధాన కొత్త కొనుగోలుదారు లభించే అవకాశం కనిపిస్తోంది. 'పీహెచ్డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఇరు దేశాల అధికారుల మధ్య దీనికి సంబంధించిన ప్రాథమిక చర్చలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఒకవేళ ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే.. పాకిస్థాన్‌కు ఇది పెద్ద ఎదురుదెబ్బ కావచ్చు.భారత్ ఆఫ్ఘనిస్తాన్‌కు బాస్మతీ బియ్యాన్ని ఎగుమతి చేస్తే గణనీయమైన ప్రయోజనం పొందుతుంది. అదే సమయంలో పాకిస్తాన్ నష్టపోయే అవకాశం ఉంది. నివేదికల ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్‌లో ఏటా 5,00,000 టన్నుల బాస్మతీ బియ్యం వినియోగం జరుగుతోంది. పాకిస్తాన్‌తో భూమార్గ అనుసంధానం ఉండటం వల్ల.. ఆఫ్ఘనిస్తాన్ తన బాస్మతీ అవసరాలను సంప్రదాయబద్ధంగా అక్కడి నుండే తీర్చుకుంటూ



వస్తోంది. ఇక వేళ భారత్‌తో డీల్ జరిగితే.. ఈ రంగంలో పాకిస్తాన్‌కు గట్టి దెబ్బ కావచ్చు. పాక్ ఒక ప్రధాన మార్కెట్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది. చారిత్రాత్మకంగా పాకిస్తాన్–ఆఫ్ఘనిస్తాన్ మధ్య గణనీయమైన వాణిజ్యం జరిగింది. అయితే, ప్రస్తుతం ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్నాయి. ఈ వైరం వారి వాణిజ్య సంబంధాలను కూడా బలహీనపరిచింది. బిజినెస్‌లైన్ నివేదిక ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్ ప్రస్తుతం కొంత భారతీయ బాస్మతి బియ్యాన్ని దుబాయ్, ఇరాన్‌లోని వ్యాపారుల ద్వారా పరోక్షంగా కొనుగోలు చేస్తోంది, దీనివల్ల ధరలు పెరుగుతున్నాయి. మీడియా నివేదికల ప్రకారం.. సమావేశంలో పాల్గొన్న ఒక పరిశ్రమ వర్గం, "భారతదేశం నుండి ప్రత్యక్ష సరఫరాలు, సరఫరా గొలుసును మరింత తక్కువ ఖర్చుతో కూడుకున్నదిగా, నమ్మదగినదిగా మార్చగలవని ఆఫ్ఘన్ అధికారులు భావిస్తున్నారు" అని పేర్కొంది. భారతదేశం నుండి ఆఫ్ఘనిస్తాన్‌కు బాస్మతీ బియ్యం ఎగుమతులు చాలా కాలంగా పరిమితంగానే ఉన్నాయి. 2005–06లో భారతదేశం ఆఫ్ఘనిస్తాన్‌కు సుమారు 63 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసింది. కొంత విరామం తర్వాత 2010–11లో ఎగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి, అయితే అప్పటి నుండి అవి నిలకడగా తక్కువ స్థాయిలోనే ఉంటూ వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్‌కు భారతదేశం అత్యధిక పరిమాణంలో బాస్మతీ బియ్యాన్ని 2020–21లో ఎగుమతి చేసింది. ఆ సమయంలో రూ.108.9 కోట్ల విలువైన 19,440 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడం జరిగింది. ఏప్రిల్ 2026 నాటికి, ఎగుమతుల పరిమాణం 979 టన్నులుగానూ.. వాటి విలువ రూ.7.74 కోట్లుగానూ నమోదై





## ‘రంభ ఊర్వశి మేనక’.. మళ్లీ కామెడీ బాటపట్టిన అల్లరి నరేశ్

గత కొంతకాలంగా ‘నాంది’, ‘ఉగ్రం’ వంటి సీరియస్, ఇంటెన్స్ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ప్రముఖ నటుడు అల్లరి నరేశ్, మళ్లీ తన ట్రేడ్ మార్క్ కామెడీతో అలరించేందుకు సిద్ధమయ్యారు. అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా తన 65వ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు ‘రంభ ఊర్వశి మేనక’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు.

ఈ చిత్రాన్ని ఒక సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. టైటిల్‌తోనే సినిమాలో కామెడీ, ఫాంటసీ అంశాలు పుష్కలంగా ఉంటాయని స్పష్టమవుతోంది. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చంద్రమోహన్ చింతాడ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.అల్లరి నరేశ్ కామెడీ చిత్రాలకు పెట్టింది పేరు. అయితే, నటుడిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే క్రమంలో ఇటీవల సీరియస్ కథలను ఎంచుకున్నారు. ఇప్పుడు మళ్లీ తన కామెడీ జానర్‌లోకి వస్తుండటంతో అభిమానులు, సినీ ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ సినిమాకు చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, 2026 సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

## ఇరుముడి కట్టు.. శబరిమలై ఎక్కు..



రవితేజ కథానాయకుడిగా ఆధ్యాత్మిక, కుటుంబ భావోద్వేగాల కలబోతగా తెరకెక్కిస్తున్న చిత్రం ‘ఇరుముడి’. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్న ‘ఇరుముడి కట్టు’ అనే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకు కల్యాణ్‌చక్రవర్తితో కలిసి దర్శకుడు శివ నిర్వాణ సాహిత్యాన్నందించారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటను అనంతు ఆలపించారు. ‘మండలదీక్ష ముగిసింది, మాలకు అర్థం తెలిసింది. శబరికొండ పిలిచింది.. మణికంఠుని చేర పదమంది.. కట్టు కట్టు ఇరుముడి కట్టు, ఎక్కు ఎక్కు శబరిమలై ఎక్కు’ అంటూ ఆద్యంతం భక్తి భావనలతో ఈ పాట సాగింది.ఆయ్యప్ప మాలధారణతో మండల దీక్ష చేపట్టిన భక్తుడు ఇరుముడి కట్టుకొని శబరిమల వరకు సాగించిన పవిత్ర ప్రయాణానికి ఈ పాట అద్దం పట్టింది. విజువల్స్ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ కన్నులపండువగా అనిపించాయి. తండ్రీకూతుళ్ల అనుబంధం ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, సాయికుమార్, బేబీ నక్షత్ర, అజయ్‌ఘోష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.

## హీరోయిన్ హనీ రోజ్ కు క్షమాపణ చెప్పిన వ్యాపారవేత్త



కేరళకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూర్ హీరోయిన్ హనీ రోజ్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఒక జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవ వేడుకలో హనీ రోజ్‌ను ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. తనపై లైంగిక భావనలతో కూడిన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారంటూ హనీ రోజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చెమ్మనూర్‌పై క్రిమినల్ కేసు నమోదైంది.ఈ నేపథ్యంలో, బాబీ చెమ్మనూర్ తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా స్పందిస్తూ, తన వ్యాఖ్యలు హనీ రోజ్‌ను, ఆమె కుటుంబాన్ని బాధపెట్టాయని గ్రహించానని... ఈ ఉదంతానికి పూర్తి బాధ్యత వహిస్తూ మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నానని ప్రకటించారు. ఆమెను బాధపెట్టాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అలాగే ఆమె తనపై పెట్టిన కేసును ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.మరోవైపు, ఈ వివాదంపై గతంలో మాట్లాడిన హనీ రోజ్... తన లుక్స్‌పై వచ్చే సరదా జోకులను, మీమ్స్‌ను తాను కూడా స్పోర్టివ్‌గా తీసుకుంటానని, కానీ ప్రతి దానికి ఒక హద్దు ఉంటుందని స్పష్టం చేశారు. అసభ్యకరమైన, గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను ఏమాత్రం సహించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. వ్యాపారవేత్త చెమ్మనూర్ చేసిన ఈ బహిరంగ క్షమాపణలపై హనీ రోజ్ ఇంకా స్పందించాల్సి ఉంది.

# SPORTS

## హెచ్‌సీఏ కీలక నిర్ణయం..

### హైదరాబాద్ మెంటర్‌గా రంజీ దిగ్గజం..!



దేశవాళీ క్రికెట్ సీజన్ 2026-27 ఆరంభానికి ముందు హైదరాబాద్ క్రికెట్ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రంజీ దిగ్గజమైన వసీం జాఫర్ ను మెంటర్‌గా నియమించింది. ఏకంగా పదిసార్లు రంజీ ఛాంపియన్‌గా రికార్డు నెలకొల్పిన జాఫర్.. లయ తప్పిన హైదరాబాద్ జట్టును సానబెట్టడంపై, టీమ్‌లో విజయకాంక్షను రగిల్చడంపై దృష్టి సారించనున్నాడు. రెండేళ్లు మెంటర్‌గా కొనసాగనున్న ఈ వెటరన్ ఆటగాడు.. సీనియర్, జూనియర్ స్థాయి జట్లను తీర్చిదిద్దనున్నాడు.ఈమధ్య కాలంలో దేశవాళీ క్రికెట్‌లో నిరాశపరుస్తున్న హైదరాబాద్ జట్టుకు మహర్దశ రానుంది. దేశవాళీలో.. ముఖ్యంగా రంజీల్లో పరుగుల వీరుడైన వసీం జాఫర్ మెంటర్‌గా రావడమే అందుకు కారణం. ఇటీవలే అంబటి రాయుడును హైదరాబాద్ క్రికెట్ వ్యవహారాలను చూసుకొనే బాధ్యతలు అప్పగించిన హెచ్‌సీఏ.. అనుభవజ్ఞుడైన జాఫర్‌ను మెంటర్‌గా తీసుకుంది. అయితే.. రాయుడు ప్రోద్బలంలోనే జాఫర్‌ను ఈ పదవికి ఎంపిక చేసినట్టు సమాచారం.

## ముంబైని వీడిన పాండ్యా..

### బెంగళూరుకు మారడానికి కారణమిదే..!



భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ముంబైని వీడాడు. ఈమధ్య తరచూ గాయాలతో సతమతమవుతున్న పాండ్యా ఫిట్‌నెస్ కోసం బెంగళూరుకు మకాం మార్చాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఈ డాషింగ్ బ్యాటర్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను తన శాశ్వత శిక్షణ కేంద్రంగా మార్చుకున్నాడు. తద్వారా ప్రస్తుతం బీసీసీఐ కాంట్రాక్టున్న వారిలో.. సీఓఈలో తప్పనిసరిగా ట్రైనింగ్ తీసుకోనున్న తొలి ఆటగాడు పాండ్యానే కావడం విశేషం.గుజరాత్‌లోని బరోడాకు చెందిన హార్దిక్ పాండ్యా గత పదేళ్లుగా ముంబైలో ఉంటున్నాడు. ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్‌కు ఆడుతున్న పాండ్యా.. ఫ్రాంచైజీ శిక్షణ కేంద్ర ఘన్సోలీ లో గడిపేవాడు. కానీ, 19వ సీజన్ అనంతరం అతడిని వన్‌ట్రేడ్ డీల్ ద్వారా వదులుకోవాలని ముంబై యాజమాన్యం పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో తిరిగి భారత జట్టులో చోటే లక్ష్యంగా పెట్టుకున్న పాండ్యా ముంబై నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యాడు.వచ్చే ఏడాది వన్డే ప్రపంచక ప్‌ఆడాలనుకుంటున్న ఈ ఆల్‌రౌండర్ ఫిట్‌నెస్ మెరుగుపరచుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయంపై బీసీసీఐ వర్గాలు స్పందించాయి.‘హార్దిక్ పాండ్యా ఇదివరకే బెంగళూరుకు షిఫ్టయ్యాడు. సిటీ శివారులో.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు దగ్గర్లో ఒక భవంతిని అద్దెకు తీసుకున్నాడు. సీఓఈని శాశ్వత శిక్షణ కేంద్రంగా మలచుకున్న ఏకైక ఆటగాడు పాండ్యానే. ముంబైలోని ఇంటి నుంచి శిక్షణ కేంద్రానికి వెళ్లడం పాండ్యాకు ఇబ్బందిగా తోచింది. సెంట్రల్ కాంట్రాక్టున్న ఆటగాడు కాబట్టి అతడు సీఓఈలో ప్రతి సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు’ అని పీటీఐతో వెల్లడించాయి.

## క్రికెటర్ శశాంక్ సింగ్‌పై కేసు..

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు



భోపాల్: భారత క్రికెటర్, పంజాబ్ కింగ్స్ ప్లేయర్ శశాంక్ సింగ్( ౹ాష్ట్రుంష్టుఅని ౹ాఅఅస్త్రప్త్ర)పై .. మధ్యప్రదేశ్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఇంట్లో పనిమనిషిగా చేరిన విపేంద్ర సింగ్ అనే వ్యక్తిని కొట్టినట్లు ఫిర్యాదు నమోదు చేశారు. క్రికెటర్ శశాంక్‌తో పాటు అతని తండ్రి శైలేష్ సింగ్, మరో వ్యక్తిపై కూడా కేసు బుక్ చేశారు. జూన్ 25వ తేదీన క్రికెటర్ ఇంట్లో కుక్‌గా చేరినట్లు బాధితుడు విపేంద్ర సింగ్ తెలిపాడు. ఇంట్లో ఉన్న వారి ప్రవర్తన నచ్చక అక్కడ పనిచేయడానికి నిరాకరించినట్లు చెప్పాడు. కానీ తన ఫోన్ లాక్కుని, దుర్భాషలాడారన్నాడు. క్రికెటర్ శశాంక్‌తో పాటు అతని డ్రైవర్ తనను కొట్టినట్లు చెప్పాడు.పోలీసులకు ఫిర్యాదు చేస్తే తొలుత వాళ్లు నిరాకరించారని, కానీ మెడికల్ టెస్టులతో వెళ్లిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నాడు. ఈ ఘటన పట్ల క్రికెటర్ శశాంక్ మాట్లాడుతూ తామేమీ బాధిత వ్యక్తిని బంధీగా ఉంచలేదన్నారు. కుక్ అని చెప్పి ఇంట్లో పనికి వచ్చాడని, కానీ అతనికి ఏమాత్రం వంట చేయడం రాదు అని, ఇంట్లో వీడియోలు, ఫోటోలు తీసేవాడని, తన రూమ్‌లోకి కూడా వెళ్లినట్లు శశాంక్ తెలిపాడు.కేవలం సరదా కోసం అతను పనిలో చేరాడని, కానీ అదృష్టవశాత్తు ఇంట్లో వస్తువుల్ని కోల్పోలేదన్నారు. ఆ వ్యక్తి ఫోన్‌లో ఉన్న ఫోటోలు, వీడియోలను తన తల్లి డిలీట్ చేయించిందన్నారు


Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.